క్లుప్తంగా

కబడ్డీలో మెరిసిన విద్యార్థులు



మహబూబాబాద్ అర్బన్: హైదరాబాద్‌లో నిర్వహించిన జోనల్‌స్థాయి కబడ్డీ పోటీల్లో మానుకోట కేంద్రీయ విద్యాలయం విద్యార్థులు జోనల్‌స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించారని ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్ తెలిపారు. మానుకోట జిల్లా కేంద్రంలో కబడ్డీలో మెరిసిన విద్యార్థులను బుధవారం అభినందించారు. అండర్–14 కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారన్నారు. కబడ్డీ టీం ఇన్‌చార్జ్ గరిధర్ శుక్ల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటి బంద్‌ను విజయవంతం చేయాలి

మహబూబాబాద్ అర్బన్/బయ్యారం/గార్ల: నీట్ పరీక్ష పత్రాలు లీకేజీని ఉద్దేశించి ఐక్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నేడు జరగనున్న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ, ఎస్‌ఎఫ్‌ఐ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం జరిగిన ఆయా సంఘాల సమావేశాల్లో వారు మాట్లాడారు. సమావేశంలో సంఘం నాయకులు మధు, శ్రావణ్, దేవేందర్, మనోజ్, చరణ్, చంటి, వెంకటేష్, రాజేష్ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

నెహ్రూసెంటర్/దంతాలపల్లి: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి హలావత్ లింగన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. ఈనెల 4వ తేదీన ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో జరగనున్న దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఎస్‌కె బాబన్న, పాపయ్య, లక్ష్మయ్య, పర్వత కోటేష్ పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి



మహబూబాబాద్: దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా నాయకులు సారయ్య, ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఎన్‌పీఆర్డీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న పింఛన్‌ను రూ.3వేల నుంచి రూ.6వేల వరకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెంకన్న, యాకయ్య, మల్లయ్య, బాలకృష్ణ, పద్మ, నరేష్, సరిత, తదితరులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్‌ను ప్రారంభించాలి

గార్ల: మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో 4 ఏళ్ల క్రితం నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను వెంటనే ప్రారంభించాలని బుధవారం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో గార్లలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ సత్యనారాయణ మాట్లాడారు. కార్యక్రమంలో గౌని భద్రయ్య, నాదేండ్ల శ్రీనివాస్, ఇర్రి రవి, మల్లేష్, రంగారావు, రమణ, సారయ్య, బాలాజీ, సజన్, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

డోర్నకల్: మండలంలోని పలుగ్రామాల్లో నర్సరీల నిర్వాహకులు నిబంధనలు పాటించాలని ఉద్యానశాఖ ఏఓ అనితశ్రీ ఆదేశించారు. మండలంలోని గొల్లచర్ల, లింబ్యాతండా, లచ్చాతండాలలోని నర్సరీలను బుధవారం ఏఓ అనితశ్రీ తనిఖీ చేశారు. నిబంధనలను పాటించాలని, అతిక్రమించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అధిక ఫీజులను అరికట్టాలి

మహబూబాబాద్ అర్బన్: జిల్లాలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్య తీసుకొని అరికట్టాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్ అన్నారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం తెలంగాణ గిరిజన సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న నాయక్, సాయికుమార్, శ్రీను, రమేష్ పాల్గొన్నారు.

'రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటాం'

కురవి: రైతుభరోసా పథకంపై రైతులు చేసిన సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామని, నివేదికను తయారు చేసి జిల్లా ఉన్నతాధికారులకు ఇస్తామని జిల్లా కోఆపరేటివ్ అధికారి(డీసీఓ) వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలోని గుండ్రాతిమడుగు(విలేజి) గ్రామరైతు వేదికలో రైతుభరోసాపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఓ మంజుఖాన్, ఏఈఓ రమేష్, సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డి, హరిప్రసాద్, లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

ప్రజాసేవతోనే జీవితం ధన్యం

● ప్రజాప్రతినిధుల ఆత్మీయ వీడ్కోలులో ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

మరిపెడ: ప్రజాసేవతోనే ప్రజాప్రతినిధుల జీవితాలు ధన్యం అవుతాయని ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. ఎంపీపీ, ఎంపీటీసీల పదవీకాలం బుధవారంతో ముగిసిన సందర్భంగా స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు కార్యక్రమంలో ఎంపీపీ గుగులోతు అరుణరాంబాబు, జెడ్పీటీసీ సభ్యురాలు తేజావత్ శారద, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ గుగులోతు సింధు, వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రఘురాములు, ఎంపీడీఓ ఎం.రామారావు, ఎంపీఓ పూర్ణచందర్ రెడ్డి, ఏవో వీరసింగ్, పీఆర్ ఏఈ శ్రీనివాస్, ఏపీఎం రాములు, ఏపీఓ మంగమ్మ పాల్గొన్నారు.



మరిపెడ: ఎంపీపీ దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్



తొర్రూరు: ఎంపీటీసీలతో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఝాన్సీరెడ్డి



గూడూరులో..

అభివృద్ధిలో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకం

తొర్రూరు: గ్రామాల అభివృద్ధిలో ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకమని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. పదవీ కాలం ముగిసిన నియోజకవర్గంలోని ఎంపీటీసీలకు బుధవారం డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఎంపీటీసీలను సన్మానించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యా నాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, నాయకులు జాటోతు నెహ్రూ, ఇట్టి శ్యామ్‌సుందర్ రెడ్డి, బొమ్మరబోయిన రాజు, ముద్దసాని సురేష్, రవీందర్‌నాయక్ పాల్గొన్నారు.

నెల్లికుదురు: ప్రజాసేవ చేయడానికి మనసుంటే చాలని ఎంపీటీసీ మధన్ అన్నారు.ఎంపీటీసీ సభ్యుల పదవీకాలం నేటితో ముగియనుండడంతో స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ బాలరాజు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన ఎంపీటీసీల ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్, తహసీల్దార్ రాజు, ఎంపీఓ పార్థసారథి, ఏఈ, సొసైటీ చైర్మన్ దేవేందర్‌రావు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా పని చేయాలి

గూడూరు: నమ్మకంతో ఎన్నుకున్న ప్రజలకు పార్టీలకతీతంగా సేవ అందించడమే లక్ష్యంగా పనిచేయాలని ఎంపీపీ బానోతు సుజాత అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ అధ్యక్షతన పదవీకాలం పూర్తి చేసుకున్న పాలకమండలి ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.ఎంపీడీఓ వీరస్వామి ఆధ్వర్యంలో ఎంపీపీ, ఎంపీటీసీలను సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్వేత, ఎంపీఓ చంద్రమోహన్, ఎంపీపీ బానోతు సుజాత, ఎంపీటీసీలు వేం వాసుదేవరెడ్డి, బోడ కిషన్, కత్తి స్వామి, నూకల రాధిక, దేషిడి రమ, ప్రవళిక, గుర్రం కవిత, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం: మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో పదవీకాలం ముగిసిన సందర్భంగా ఎంపీపీ వోలం చంద్రమోహన్, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, పలువురు ఎంపీటీసీలకు ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.

మానుకోటను టాప్‌లో ఉంచుతాం

● రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి

కేసముద్రం: అభివృద్ధిలో మహబూబాబాద్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే టాప్ టెన్‌లో ఉంచుతామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అర్పనపల్లి సొంత గ్రామంలో తన తండ్రి వేంచెన్నకృష్ణారెడ్డి, సోదరుడు వేం పురుషోత్తంరెడ్డి కాంస్య విగ్రహాలను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, కుటుంబ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం కేసముద్రంస్టేషన్‌లోని ఆర్టీసీ బస్టాండ్‌లో కేసముద్రం మీదుగా వేములవాడ, భద్రాచలంకు ఏర్పాటు చేసిన ఎక్స్‌ప్రెస్ బస్ సర్వీస్‌లను స్థానిక ఎమ్మెల్యే మురళీనాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసముద్రం మండల కేంద్రానికి కొత్తగా డిగ్రీ కళాశాలను, రోడ్ల అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి రూ.75కోట్ల నిధులను మంజూరు చేశారన్నారు. అందరూ ఏకాభిప్రాయంతో వస్తే కేసముద్రాన్ని మున్సిపాలిటీగా చేస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, ఎంపీపీ వోలం చంద్రమోహన్, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు కిషన్, ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షుడు సట్ల వెంకన్న, పీసీసీ సభ్యులు గుగులోతు దస్రూనాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.



బస్‌సర్వీస్‌ను ప్రారంభిస్తున్న ప్రభుత్వ సలహాదారు నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మురళీనాయక్

వినతిపత్రం అందజేత

నారాయణపురం గ్రామ రైతుల భూములు అధికారుల తప్పిదంతో ధరణిలో రైతు పేరు అడవి అని నమోదైందని, వెంటనే వాటిని తొలగించి పట్టాదారు పాసుపుస్తకాలు అందించాలంటూ మండల కేంద్రంలో వేం నరేందర్‌రెడ్డికి రైతులు వినతి పత్రాన్ని అందజేశారు. అదే విధంగా మహిళా సంఘాలను బతోపేతం చేసి, తమకు డ్రెస్‌కోడ్, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలంటూ ఐకేపీ వీఓఏ సంఘం అధ్యక్షుడు నెహ్రూనాయక్, ప్రధాన కార్యదర్శి రాధాతోపాటు సంఘం సభ్యులు కోరారు.

ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం

నర్సింహులపేట: ప్రజలకు సేవ చేయడమే లక్ష్యమని, ప్రజలు సేవ చేద్దామనే ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి వచ్చానని, నియోజకవర్గంలో నాకు శత్రువులు ఎవరు లేరని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ బుధవారం నిర్వహించిన మండల సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పింఛన్లలో అనర్హులు ఎక్కువగా ఉన్నారని, మరణించిన పేర్లు తొలగించడం లేదన్నారు. అధికారులు సక్రమంగా పని చేయాలన్నారు. అనంతరం పదవీ కాలం అయిపోయిన ఎంపీటీసీలను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఎంపీపీ టేకుల సుశీల, పీఏసీఎస్ చైర్మన్ సంపెట రాము, వైస్ ఎంపీపీ దేవేందర్, ఎంపీటీసీ సభ్యులు జినుకల అనురాధ, నాయకీ అజ్మీర, ఇస్సంపల్లి అనిల్, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ శ్రీను, ఎంపీఓ సోమ్‌లాల్, ఏఈలు పాండు, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



నర్సింహులపేట: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

పాఠశాల తనిఖీ

దంతాలపల్లి: సమాజ అభివృద్ధికి పాఠశాలలే ప్రముఖ పాత్ర అని ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాలను సందర్శించారు. ఈసందర్భంగా మధ్యాహ్న భోజనం పరిశీలించారు. అనంతరం కార్యక్రమానికి వచ్చిన ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధుల నుంచి పాఠశాల అభివృద్ధికి సుమారు రూ. లక్ష వరకు విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ నూకల వెంకటేశ్వరరెడ్డి, సహకార సంఘం చైర్మన్ సంపెటరాము, నెమ్మది యాకన్న, సతీష్, విద్యాశాఖ డీఈ అరుణ్, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంఈఓ రాము, ఎంపీడీఓ వివేక్‌రామ్, హెచ్‌ఎం వేణుమాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నెల్లికుదురు: స్థానిక ఆదర్శ పాఠశాల, కళాశాలలో 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు బోధించేందుకు, పీజీటీ ఆంగ్లంలో గంటల వ్యవధిలో పనిచేయుటకు అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఎంఏ ఇంగ్లిష్, బీఈడీ అర్హత కలిగి ఆంగ్లంలో బోధించే అనుభవం, నైపుణ్యం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఈనెల 5నుంచి 6 వరకు దరఖాస్తులు, సర్టిఫికెట్ పరిశీలన, 8న డెమో ఉంటుందన్నారు.

సెల్ టవర్‌కు అనుమతి ఇవ్వొద్దు

మహబూబాబాద్: ఆర్టీసీ కాలనీలో సెల్‌టవర్‌కు అనుమతి ఇవ్వవద్దని ఆర్టీసీ కాలనీకి చెందిన కృష్ణారెడ్డి, నరేష్‌రెడ్డి, పద్మ, లక్ష్మి తదితరులు కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. టవర్ ఏర్పాటు చేస్తే ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఉక్కు పరిశ్రమ కోసం పోరాడుతాం

నెహ్రూసెంటర్: అక్రమ కేసులు పెట్టినా బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసే వరకు పోరాడతామని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. బుధవారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు ఉద్యమం కేసులో భాగంగా కోర్టుకు హాజరైన అనంతరం మాట్లాడారు. బి.అజయ్‌సారథిరెడ్డి, శంతన్ రామరాజు, హన్మంతు, మల్లికార్జున్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



బయ్యారం: మొక్క నాటుతున్న ఎమ్మెల్యే కనకయ్య

బయ్యారం: పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బయ్యారంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో బుధవారం వన మహోత్సవంలో భాగంగా ఆయన మొక్కలు నాటారు. వ్యవసాయ పెట్టుబడుల కోసం 10ఎకరాల భూమి ఉన్న రైతులకు రైతుభరోసా పథకంను అమలు చేయాలని, ఒక రైతుగా తన అభిప్రాయం వ్యక్తం చేస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు. మండలంలోని జగ్గుతండాలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయంను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ బిందు, డీసీఓ వెంకటేశ్వరరావు, డీటీ రవి, ఎంపీడీఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

డోర్నకల్: మండలంలోని అందనాలపాడు గ్రామంలో వనమహోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం రోడ్ల ప్రక్కన పెద్ద ఎత్తున మొక్కలు నాటారు.

బాధ్యతగా మొక్కలు నాటాలి

చిన్నగూడూరు: మండలంలోని ఉగ్గంపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భర్తాపురం ఉదయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల బోడగుట్ట తండ, శీత్ల తండాలో ఎక్సైజ్, పోలీస్ అధికారులు సంయుక్తంగా గుడుంబా స్థావరాలపై బుధవారం దాడులు నిర్వహించారు. ఐదుగురిపై కేసు నమోదు చేసి, 33లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని 800 లీటర్ల బెల్లంపానకం ధ్వంసం చేశారు. దాడుల్లో ఎక్సైజ్ సీఐలు చిరంజీవి, నాగేశ్వరరావు, నీరజ, ఎక్సైజ్ ఎస్సైలు అశోక్, చంద్రశేఖర్, కిరీటి, సీఐ సర్వయ్య, ఎస్సై దీపిక పాల్గొన్నారు.

కేసముద్రం: మండల కేంద్రంలోని గిర్నితండా, ఎన్టీఆర్ నగర్‌లో, అమీనాపురం గ్రామాల్లో గుడుంబా స్థావరాలపై స్టేట్ టాస్క్‌ఫోర్స్, గూడూరు ఎక్సైజ్‌శాఖ అధికారులు కలిసి బుధవారం దాడులు నిర్వహించారు. ఈమేరకు 1100 లీటర్ల చక్కెర పానకాన్ని ధ్వంసం చేసి, 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని, నలుగురిపై కేసు నమోదు చేసి, ఒకరిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ భిక్షపతి తెలిపారు. కార్యక్రమంలో ఎస్టీఎఫ్ ఎస్సై సాయికిరణ్, ఎక్సైజ్ ఎస్సై రాజేశ్వరి పాల్గొన్నారు.



మహబూబాబాద్ రూరల్‌లో..

నూతన చట్టాలపై అవగాహన



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సంఘం సభ్యులు

మహబూబాబాద్ అర్బన్: జూలై 1నుంచి నూతన చట్టాలు అమల్లోకి వచ్చాయని జిల్లా మహిళ సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ మహేశ్వరి అన్నారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో బుధవారం చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బ్రిటిష్ కాలం నాటి చట్టాలకు తెరపడిందని, భారతీయ న్యాయ వ్యవస్థలో మూడు కొత్త నేర చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష, సాక్ష అధినియం అమల్లోకి వచ్చామన్నారు. నూతన చట్టాలతోను ప్రజలకు సత్వరమే న్యాయం జరుగుతుందన్నారు. అనంతరం బేటీ బచావో బేటీ పడావో పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ లలిత, సఖి లీగల్ అడ్వైజర్ ఉష, అరుణ, సౌజన్య, సంధ్యారాణి పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

పెద్దవంగర: పెరిగిన టెక్నాలజీని వినియోగించుకొని అనేక మంది సైబర్ నేరగాళ్లు ప్రజలను దోచుకుంటున్నారని, సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సైబర్‌క్రైం సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల్లో విద్యార్థులకు స్థానిక ఎస్సై మహేష్‌తో కలసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. సెల్‌ఫోన్, వాట్సప్, ఫేస్‌బుక్‌లలో వచ్చే అనవసరమైన లింకులను క్లిక్ చేయడం ద్వారా కలిగే అనర్థాలపై వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సైబర్ మోసం జరిగిన గంటలోపే ఫిర్యాదు చేయడం చాలా ముఖ్యమన్నారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి శ్రీనివాస్, పోలీసులు సురేష్, హీర్యా నాయక్, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

క్రైం కార్నర్..

ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి.. కేసు నమోదు

నెహ్రూసెంటర్: ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి జరిగిన సంఘటన మహబూబాబాద్ ఆర్టీసీ డిపోలో బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. కోరుట్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు భద్రాచలం నుంచి కోరుట్లకు వస్తూ మహబూబాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లోకి వస్తోంది. ఈ క్రమంలో మహబూబాబాద్ డిపో సమీపంలో ఓ ద్విచక్రవాహనదారుడు అడ్డురాగా బస్సు డ్రైవర్ దండి శ్రీనివాస్ హారన్ కొట్టాడు. దీంతో ఆగ్రహించిన ద్విచక్ర వాహనదారుడు డిపో ఆవరణలో బస్సు ఆగిన సమయంలో డ్రైవర్‌పై దాడికి దిగాడు. అడ్డువచ్చిన మహిళా ప్రయాణికురాలిపై కూడా దాడి చేశాడు. ఆర్టీసీ బస్సు డ్రైవర్ దండి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఓం ప్రకాశ్ అనే యువకుడితోపాటు మరోవ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ తెలిపారు.

చికిత్స పొందుతున్న యువకుడి మృతి

నర్సింహులపేట: మండలంలోని రామన్నగూడెంకు చెందిన బోగోజు శ్రావణ్(25)అనే యువకుడు హైదరాబాద్‌లోని అసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం.. జూన్10 తేదీన గ్రామంలోని స్నేహితుడి బర్త్‌డే వేడుకల్లో దావత్ చేసుకున్నారు. వారం రోజుల తరువాత శ్రావణ్, ఎస్‌కె.రహీం, తాడూరి ఉపేంద్రచారి అస్వస్థతకు గురయ్యారు. వారిని చికిత్స నిమిత్తం మహబూబాబాద్ తరలించగా పరిస్థితి విషమించగా ఖమ్మం తరలించి అక్కడి నుంచి హైదరాబాద్ తరలించారు. చికిత్స పొందుతూ శ్రావణ్ నిమ్స్‌లో మృతి చెందాడు. మిగతా ఇద్దరు చికిత్స పొందుతున్నారు. ఫిర్యాదు అందగానే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై సతీష్ తెలిపారు.

రేపోణి గ్రామంలో ఒకరు..

దంతాలపల్లి: చికిత్సపొందుతూ యువకుడు మృతిచెందిన సంఘటన మండలంలోని రేపోణి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలం రేపోణి గ్రామానికి చెందిన సంజయ్ రెడ్డి (20) హైదరాబాద్‌లో బీటెక్ చదువుతున్నాడు. కొన్ని రోజుల నుంచి ఇంటి వద్దే ఉంటున్నాడు. గత నెల 30న సంజయ్ వాంతులు చేసుకోవడం గమనించిన తల్లి కుమారుని వద్దకు వెళ్లి అడిగింది. ఇంట్లో రూ.40వేలు మీకు తెలియకుండా తీసుకెళ్లి ఖర్చు చేశానని, భయంతో కలుపు మందు తాగినట్లు తెలిపాడు. వెంటనే సంజయ్‌ని చికిత్స నిమిత్తం వరంగల్ రోహిణి ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. తండ్రి సాయిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవపరీక్ష నిమిత్తం మృతదేహాన్ని వరంగల్‌లోని ఎంజీఎంకి పంపించినట్లు ఎస్సై తెలిపాడు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

తొర్రూరు: మండలంలోని గుర్తూరు గ్రామానికి చెందిన రైతు ఉమ్మగాని రమేష్‌గౌడ్ గేదెలను మేత కోసం బుధవారం వ్యవసాయ క్షేత్రానికి తీసుకెళ్లాడు. మేత మేస్తున్న క్రమంలో ట్రాన్స్‌ఫార్మర్ వైర్లు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. రూ. లక్ష నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరాడు.

సంక్షిప్త సమాచారం

రైతు దంపతులకు సన్మానం

మరిపెడ రూరల్: మండలంలోని రాంపురం గ్రామంలో ఆయిల్‌పాం సాగు చేపట్టి పంట మార్పిడి చేసిన మహిళా రైతు ఉప్పలమ్మ, నారాయణ దంపతులను జిల్లా ఉద్యాన శాఖ అధికారి మర్యాన్న బుధవారం శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రైతులు తాడూరి వీరన్న అధికారి పున్నంచందర్ జైన్, కంపెనీ ప్రతినిధి ప్రసాద్‌బాబు పాల్గొన్నారు.

పత్తి పంట పరిశీలన

నర్సింహులపేట: మండలంలోని జయపురం శివారు అక్కిరాల పరిధిలోని పత్తి పంటలను బుధవారం ఏఈఓ రామకృష్ణ పరిశీలించారు. పత్తిలో రసం పీల్చుపురుగులు, చీడపడ నివారణకు వాడాల్సిన మందులపై రైతులకు పలు సూచనలు ఇచ్చారు.

ఇసుక వేలం

దంతాలపల్లి: మండలం పెద్దముప్పారం గ్రామం పాలేరు వాగులనుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుకను రెవెన్యూ, పోలీస్‌శాఖ అధికారులు సీజ్ చేశారు. బుధవారం తహసీల్దార్ శ్రీనివాస్‌రావు ఆదేశాల మేరకు పెద్దముప్పారం గ్రామంలో ఇసుకను వేలం వేశారు.

గుడిసెలకు పట్టాలివ్వాలి

కురవి: మండల కేంద్రం శివారులో పేదలు వేసుకున్న గుడిసెలను క్రమబద్ధీకరించి పట్టాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం గుడిసెవాసులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రాజన్న, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, వెంకన్న పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

దంతాలపల్లి: మండలంలోని వేములపల్లిలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనున్నట్లు మండల విద్యుత్ అధికారి మంగళంపల్లి ప్రవీణ్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిలిపివేయనునట్లు పేర్కొన్నారు.

పాఠశాలకు వాటర్ కూలర్ బహూకరణ

తొర్రూరు: పట్టణంలోని ఉన్నత పాఠశాలకు 1989–90 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు బుధవారం పాఠశాల హెచ్‌ఎం లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయుల సమక్షంలో రూ.50వేల విలువ చేసే వాటర్ కూలర్, క్రీడా సామగ్రిని అందించారు.


బాబాను కఠినంగా శిక్షించాలి

గార్ల: ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన తొక్కిసలాటలో 106 మంది మృతులకు కారకుడైన బాబాను కఠినంగా శిక్షించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడారు. సమావేశంలో మాజీ ఏఎంసీ చైర్మన్ భూక్యా నాగేశ్వరరావు, పీఏసీఎస్ డైరెక్టర్ శీలంశెట్టి ప్రవీణ్‌కుమార్, ఎద్దు లక్ష్మయ్య పాల్గొన్నారు.

రజతోత్సవాలను జయప్రదం చేయాలి

బయ్యారం: ఈనెల 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న దండోరా రజతోత్సవాలను జయప్రదం చేయాలని ఎంఆర్‌పీఎస్ దండోరా జాతీయ కార్యదర్శి కొండ్ర ఎల్లయ్య పిలుపునిచ్చారు. మండలంలోని గంధంపల్లిలో బుధవారం ఆయన మాట్లాడారు. సమావేశంలో నాయకులు బాలరాజు, శ్రీను, ఉపేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



పెద్దవంగర: మండలంలోని పోచారం ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన సీహెచ్ లావణ్యను స్థానికులు బుధవారం ఘనంగా సన్మానించారు. హెచ్‌ఎం విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు మురళి, బాలరాజు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

కేసముద్రం: మండల కేంద్రంలోని కిష్టాపురంకాలనీకి చెందిన కొంగరి సునీల్ అనే వ్యక్తి ఇటీవల మృతి చెందాడు. ఈమేరకు బుధవారం 2007–08 ఎస్సెస్సీ బ్యాచ్‌కి చెందిన పూర్వవిద్యార్థులు బాధిత కుటుంబానికి రూ.20వేల ఆర్థికసాయాన్ని అందజేశారు.

విరిగిన విద్యుత్ స్తంభం

దంతాలపల్లి: మండలం పెద్దముప్పారం గ్రామంలోని పాలేరువాగు నుంచి మంగళవారం అర్ధరాత్రి ఇసుక దందా చేస్తున్న ఓ ట్రాక్టరు గ్రామంలోని విప్లవ బజారులో విద్యుత్‌స్తంభాన్ని ఢీకొట్టింది. స్తంభం విరిగి పడిపోయింది. ఆ సమయంలో విద్యుత్ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని గ్రామస్తులు తెలుపుతున్నారు.

భౌగోళిక స్వరూపం తెలుసుకోవాలి

కురవి: ప్రతి విద్యార్థి భౌగోళిక స్వరూపాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉందని మోద్గులగూడెం జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం సత్యనారాయణ చారీ అన్నారు. బుధవారం హైస్కూల్ ఆవరణలో పదో తరగతి విద్యార్థులకు భారతదేశ భౌగోళిక స్వరూప పటం వేసి వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, వెంకన్న, శ్రీరాములు, సలీం, కిషన్, జ్యోత్స్న, గౌస్ పాల్గొన్నారు.

పాఠశాలకు రండి అంటూ ప్రచారం

కేసముద్రం: మండలంలోని క్యాంపుతండాజీపీ శివారు మాతృతండాలో ఓ ప్రైవేట్ స్కూల్‌కు వెళ్తున్న విద్యార్థులను బుధవారం అక్కడి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, తండావాసులు అడ్డుకుని, మా బడికి రండి, అన్ని సౌకర్యాలు ఉన్నాయని ప్రచారం నిర్వహించారు.

నేడు మహాజన సభ

గూడూరు: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో గురువారం రైతు భరోసాపై మహాజన సభ ఏర్పాటు చేస్తున్నట్లు చైర్మన్ లింగారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు వెంకన్న, పీడీ ప్రవీణ్ బదిలీపై వెళ్తున్న క్రమంలో బుధవారం ఉపాధ్యాయులు వీడ్కోలు సమావేశం నిర్వహించి సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కేదాసు వాసుదేవ్, షరిరాం, భరత్‌వ్యాస్, మాధవి, ప్రతిభ, లత, రాంమోహన్‌రావు, అశోక్‌రెడ్డి, శ్రీదేవి పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

నెల్లికుదురు: వర్షాకాలంలో వసతి గృహాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని మండల ప్రత్యేక అధికారి జినుగు మరియన్న హాస్టల్ వార్డెన్లు, ప్రిన్సిపాళ్లకు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ఆదర్శపాఠశాల, కేజీబీవీలోని వసతి గృహాలను బుధవారం సందర్శించి పరిశీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు డాక్టర్ కె.శ్రీనివాసరెడ్డి, సుమలత, కేర్‌టేకర్ అనిత, తదితరులు పాల్గొన్నారు.